ఆంధ్రజ్యోతి
20
జనగామ
www.andhrajyothi.com శనివారం 12, ఆగస్టు 2017 JANGAON



అమ్మితే కుమ్ముడే

సబ్సిడీ గొర్రెలను విక్రయించినా, కొన్నా క్రిమినల్ కేసులే

- సొమ్ము రికవరీ
- సంఘం గుర్తింపు రద్దు
- మార్గదర్శకాలు రూపొందించిన అధికారులు
- నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు
- నియోజకవర్గానికో అధికారి నియామకం

బతుకుదెరువు కోసమని బండెడ్లిస్తే అంగట్లో అమ్ముకున్నట్టుంది జిల్లాలో కొందరు గొల్లకురుమల పరిస్థితి. ఆర్థికంగా వెనకబడ్డ ఆ కులస్థులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం సబ్సిడీపై ఒక్కొక్కరికి 20 గొర్రెలు, ఒక పోతును అందిస్తే నెల గడవకముందే వాటిని దళారులకు అమ్ముకుంటున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. అమ్మినవారిపై, కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అంతేగాకుండా లబ్ధిదారులనుంచి సబ్సిడీ సొమ్మును రికవరీ చేస్తామని, సంఘాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా నియోజకవర్గానికో అధికారిని కూడా నియమించారు.

జనగామ, ఆంధ్రజ్యోతి



2



మత్తును మట్టుబెట్టాలి

PUBLIC DEMAND

వివరాలు : 20లో..

- డ్రగ్స్, గంజాయిని అరికట్టాలి
- విద్యార్థులు బానిసలవుతున్నారు
- ఇది సమాజానికే ప్రమాదకరం
- నియంత్రించడం అందరి బాధ్యత
- జిల్లాలో ప్రముఖుల మనోగతం

16న రూరల్ జిల్లాకు సీఎం



- సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- రూరల్ జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత?

7

ఓడీఎఫ్ పట్టణంగా జనగామ!



- ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల
- త్వరలో అధికారికంగా ప్రకటన

2

విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్నాం


- అన్ని జైళ్లను ఆధునీకరిస్తున్నాం..
- రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ

7

ఎస్సారెస్పీ కాదు...టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ

- ప్రజల పక్షాన మాట్లాడితే ప్రాజెక్టులను అడ్డుకున్నట్టా..
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

7



అమ్మితే కుమ్ముడే..!

సబ్సిడీ గొర్రెలను విక్రయించినా, కొన్నా క్రిమినల్ కేసులు

- సబ్సిడీ సొమ్ము రికవరీ
- సంఘం గుర్తింపు రద్దు
- మార్గదర్శకాలు రూపొందించిన అధికారులు
- నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు
- నియోజకవర్గానికో అధికారి నియామకం

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ, ఆంధ్రజ్యోతి: గొల్ల కురుమలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత జూన్ 20న గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద జిల్లాలో అధికార యంత్రాంగం లబ్ధిదారు లను ఎంపిక చేసి నెలరోజుల కిందట గొర్రెలను పంపిణీ చేసింది. కాగా కొందరు లబ్ధిదారుల నుంచి దళారులు తక్కువ ధరకు వాటిని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలలో విక్రయిస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికా రులు ఈ పథకం కింద పంపిణీ చేసిన గొర్రెలను విక్ర యించకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. కలెక్టర్ శ్రీదేవసేన ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ వనజాదేవి, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి వేణుమనోహర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక మార్గదర్శకాలను రూపొం దించారు. వీటిని లబ్ధిదారులు తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. పంపిణీ చేసిన గొర్రెలను పెంచు కుంటూ వాటి ద్వారా ఉపాధి పొందడానికి నిరంతర పర్య వేక్షణ ఉండేలా జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించారు. ప్రత్యేక అధికా రులు నిరంతరం జిల్లాలోని ఆయా గ్రామాలలో పర్య టిస్తూ లబ్ధిదారులను కలుస్తారు. వారికి పథకం ఉద్దేశం, గొర్రెలు పెంచుకుంటే కలిగే ప్రయోజనాలు, ఇతరులకు విక్రయిస్తే ఎదురయ్యే నష్టాలను వివరిస్తారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను ఇతరులకు విక్రయించినా, కొను గోలు చేసినా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిస్తారు. నిత్యం గ్రామాలకు వెళ్లి గొర్రెల ఎదుగుదల, ఆరోగ్యాన్ని పరిశీలి స్తారు. అనంతరం నివేదికను కలెక్టర్ కార్యాలయంలో సమర్పిస్తారు.

మార్గదర్శకాలు ఇవీ...

లబ్ధిదారుడు గొర్రెలను అమ్మితే సంబంధిత గొర్లకాప రుల సంఘం సభ్యులు గుర్తించి జిల్లా పశుసంవర్థక శాఖ అధికారులకు సమాచారం అందించాలి. లేదంటే సంఘం సభ్యులందరిని బాధ్యులుగా చేస్తు సంఘం గుర్తింపును రద్దు చేస్తారు. గొర్రెలను విక్రయించిన వారితో పాటు కొనుగోలు చేసిన వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. అనంతరం వారిని మరో విడతలో గొర్రెలు పొందేందుకు అనర్హులుగా ప్రకటిస్తారు. గొర్రెలను విక్రయించిన వ్యక్తుల సబ్సిడీని రద్దు చేసి సొమ్మును తిరిగి వసూలు చేస్తారు.

గ్రామాలవారీగా పంపిణీ చేసిన యూనిట్లు..

జిల్లాలో గొర్రెల పంపిణీ కోసం ప్రభుత్వం 25 వేల యూనిట్ల గొర్రెలను మంజూరు చేసింది. ఇందులో మొదటి విడతగా 10750 యూనిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలోని 13 మండలాలలో 906 యూనిట్ల గొర్రె లను పంపిణీ చేశారు. జనగామ నియోజకవర్గంలోని చౌడారం గ్రామానికి 112 యూనిట్లు పంపిణీ చేయగా, బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేటకు 57, కట్కూర్‌కు 34, తమ్మడపల్లికి 36, ఇటుకాలపల్లికి 59 యూనిట్లను పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండలంలో తుర్కలషాపూర్‌కు 127, కొమ్మయప ల్లికి 50, గంగాపూర్‌కు 8 యూనిట్లు పంపిణీ కాగా, పాల కుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలం పాకాలకు 70, నర్సింగాపురం 14, రామవరం 58, రేగుల 9, కొడకండ్ల 32 యూనిట్లు, దేవరుప్పుల మండలం గొల్లపల్లికి 7, పెద్ద మడూర్‌కు 40 యూనిట్లు పంపిణీ చేశారు. స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గంలోని లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామానికి 55 యూనిట్లు, జీడికల్ 53, కొత్తపల్లి 17, లింగాలఘణపురం 64 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు.

రెండు గ్రామాల్లో అమ్ముకున్న లబ్ధిదారులు..

సబ్సిడీపై పొందిన గొర్రెలను ఇప్పటికే కొందరు లబ్ధిదారులు దళారులకు అమ్ముకున్నారు. పాలకుర్తి మండ లంలోని కొడకండ్ల మండలం పాకాల గ్రామ లబ్ధిదారులకు 70 యూనిట్లు, నర్సింగాపురంలో 14 యూనిట్ల గొర్రెలు పంపిణీ చేయగా వాటిని ఇతరులకు విక్రయించుకున్నారు. ఈ విషయం తెలిసిన అధికార యంత్రాంగం వెంటనే చర్యలకు ఉపక్రమించింది. వెంటనే విక్రయించిన గొర్రె లను తిరిగి వెనక్కి రప్పించాలని, లేదంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జాయింట్ కలెక్టర్ వనజాదేవి హెచ్చరించారు.

మేత కోసం గడ్డి విత్తనాలు అందిస్తాం..

వేణుమనోహర్‌రావు, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి



గొర్రెల మేతకోసం లబ్ధిదారులకు గడ్డి విత్తనాలు, సుబాబ్ విత్తనాలు సరఫరా చేస్తాం. వాటి ఆరోగ్య పరిర క్షణకు అన్ని చర్యలు తీసుకుంటాం. గొర్రెల చెవులకు వేసిన ట్యాగ్‌లను తొలగిస్తే వాటిపై ఉన్న బీమా పాలసీ నష్టే. వాటిని తొలగించవద్దు. గొర్రె లను ఇతరులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.

గొర్రెలను అమ్మితే క్రిమినల్ కేసులు..

వనజాదేవి, జాయింట్ కలెక్టర్



ప్రభుత్వం గొల్లకురుమల ఆర్థికాభి వృద్ధిని కాంక్షిస్తూ సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలను ఇతరులకు విక్ర యించుకోవడం నేరం. అలాంటి చర్య లకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సబ్సిడీ సొమ్మును రికవరీ చేస్తాం. ఈ విష యంలో గొర్రెల పెంపకందారుల సంఘాలదే బాధ్యత. లేదంటే సంఘం గుర్తింపును రద్దు చేస్తాం.

ఓడీఎఫ్ పట్టణంగా జనగామ!

- ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల
- త్వరలో అధికారికంగా ప్రకటన

జనగామ టౌన్: జిల్లా కేంద్రంగా ఉన్న జనగామ మునిసిపాలిటీ సంపూర్ణ బహిరంగ మల విసర్జ రహిత పట్టణంగా రూపుదిద్దు కుంది. ఈ మేరకు పట్టణానికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించనుంది. దాదాపు లక్షకు పైగా జనాభా, 28 వార్డులు కలిగి ఉన్న జనగామ మునిసిపాలిటీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని 2015లో ప్రారం భించారు. సంపూర్ణ బహిరంగ మల విసర్జ రహిత పట్టణంగా రూపుదిద్దేందుకు తీవ్రంగా కృషి చేసి దాదాపు నూరు శాతం మరుగు దొడ్ల నిర్మాణం పూర్తిచేశారు. మొత్తం 28 వార్డుల నుంచి మరుగుదొడ్ల నిర్మాణానికి 2,219 దరఖాస్తులు రాగా శుక్రవారం నాటికి 2,154 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాగా ఇంకా 65 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది.

వార్డుల వారీగా వివరాలు..

1వ వార్డులో 109, 2వ వార్డు 22, 3వ వార్డు 95, 4వ వార్డు 64, 5వ వార్డు 18, 6వ వార్డు 101, 7వ వార్డు 54, 8వ వార్డు 57, 9వ వార్డు 111, 10వ వార్డు 74, 11వ వార్డు 165, 12వ వార్డు 137, 13వ వార్డు 149, 14వ వార్డు 25, 15వ వార్డు 86, 16వ వార్డు 28, 17వ వార్డు 5, 18వ వార్డు 53, 19వ వార్డు 99, 20వ వార్డు 142, 21వ వార్డు 95, 22వ వార్డు 4, 23వ వార్డు 135, 24వ వార్డు 18, 25వ వార్డు 47, 26వ వార్డు 50, 27వ వార్డు 35, 28వ వార్డులో 174 మరుగుదొడ్లు నిర్మించారు.



జనగామ మునిసిపల్ కార్యాలయం

ప్రాథమిక నోటిఫికేషన్ జారీ..

ఈశ్వరయ్య, కమిషనర్



జనగామ మునిసి పాలిటీ పరిధిలో అన్ని వర్గాల ప్రజల సహకా రంతో సంపూర్ణ మల విసర్జ రహిత పట్ట ణంగా మారినందున ప్రాథమిక నోటిఫికేష న్ శుక్రవారం విడు దల చేశాం. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు ఏక గ్రీవంగా తీర్మానించారు. ఈ నెల 26వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించి అనంతరం అధికారిక ప్రకటన వెలువరిస్తాం.

జిల్లాకే గర్వకారణం..

ప్రసన్నకుమార్, స్పెషల్ ఆఫీసర్



జనగామ మునిసిపా లిటీ ఓడీఎఫ్ పట్ట ణంగా రూపుదిద్దుకో వడం జిల్లాకు గర్వకా రణం. ఓడీఎఫ్ పట్టణంగా రూపుదిద్దు కోవడంలో అన్ని వర్గాల ప్రజల కృషి అభినంద నీయం. జనగామ పట్టణ ప్రజల చైతన్యం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుంది.

మహిళపై ఎలుగుబంటి దాడి

- త్రుటిలో తప్పిన ప్రాణాపాయం



గాయపడిన అయిలమ్మ

జఫర్‌గఢ్ : మండల కేంద్రం శివారు వడ్డెగూడెం గ్రామా నికి చెందిన నల్లబోయిన అయిమ్మ అనే మహిళపై శుక్ర వారం ఉదయం ఎలుగుబంటి దాడి చేసింది. ఈ దాడిలో అయిలమ్మకు త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. శుక్రవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన ఆమెపై ఎలుగుబంటి దాడికి పాల్పడింది. దీంతో ఆమె అరుపులు కేకలు వేయడంతో ప్రారంభించింది. అదే సమయంలో అటువైపు గొర్రెల మందను తోలుకు పోయిన యాదవులు ఎలుగుబంటిని అక్కడ నుంచి తరిమివేశారు. ఈ ఘటనతో వడ్డెగూడెం ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

'ఈ-పాస్ యంత్రాలతో అక్రమాలకు చెక్'



డీలర్లకు యంత్రాలను అందిస్తున్న అధికారులు

పాలకుర్తి : రాష్ట్రప్ర భుత్వం రేషన్ దుకా ణాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ యంత్రాలతో ఇక అక్ర మాలు జరగవని సివిల్ పౌరసరఫరాల సహాయ కమిషనర్ కాశీవిశ్వనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పాల కుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల డీలర్లకు ఈ పాస్ యంత్రాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఈ విధానం దోహదపడుతుందన్నారు. వేలిముద్రలతోనే లబ్ధిదారుడు సరుకులు తీసుకోవాలని, అది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పౌరసరఫరా కార్యాలయాల్లో నమోదు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో రుక్మిణీదేవి, రోజారాణి, డీటీలు హరిప్రసాద్, సమ్మక్క, కృష్ణ, తహసీల్దార్లు, బన్సీలాల్, అహ్మద్, వీరస్వామి, డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మగాని రమేష్ పాల్గొన్నారు.

పుల్లగూడ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

● తనకు బదులు మరో వ్యక్తిని పంపినందుకు డీఈవో చర్య


పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

బచ్చన్నపేట : మండలంలోని లింగంపల్లి గ్రామ శివారు పుల్లగూడ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడు బాలరాజును డీఈవో యాదయ్య సస్పెండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్‌ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుడు బాలరాజు ప్రార్థనకు సరిగా హాజరుకారని, తరచుగా సెలవుపెడతారని, తాను రాని రోజు ప్రైవేటు వ్యక్తిని పంపిస్తారని డీఈవోకు చెప్పారు. కాగా డీఈవో తనిఖీ చేసి తిరిగి వెళుతున్న సమయంలో బాలరాజు పాఠశాలకు వచ్చారు. ఆలస్యానికి గల కారణమేంటని అడిగితే నెల రోజుల క్రితం తన తల్లి మరణించిందని, పాఠశాలలో ఒక్కడినే ఉన్నందున తను రాని రోజు మరో వ్యక్తిని పంపానని, నెల మాసికం ఉండటంతో ఈరోజు ఆలస్యమైందని వివరణ ఇచ్చారు. ఆయన సమాధానంతో సంతృప్తి చెందని డీఈవో బాలరాజును సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

గ్రామాల్లో బొగ్గుబట్టీలపై తనిఖీలు

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన అధికారులు

రఘునాథపల్లి రూరల్: మండలంలో సాగుతున్న బొగ్గు దందాపై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' మినీలో 'బొగ్గుకోసం అడవుల బుగ్గి' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జనగామ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ స్పందించారు. పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. అడవులను నరికేందుకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదని, ఇద్దరికి మాత్రం కేవలం సర్కారు తుమ్మ చెట్లను మాత్రమే కొట్టేందుకు అనుమతులు ఇచ్చామని అన్నారు. తమ అనుమతి లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చెట్లను నరికితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట రఘునాథపల్లి బీట్ ఆఫీసర్ అరుణ, సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

రఘునాథపల్లి రూరల్ : మండలంలోని కుర్చపల్లి గ్రామానికి చెందిన తోటకూరి యాకయ్య (35) అనే రైతు ఆర్థిక పరమైన ఇబ్బందులు తాళలేక శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తనకున్న ఎకరం భూమిలో పత్తి పంట వేసి వ్యవసాయం చేసుకుంటూ, అదే గ్రామానికి చెందిన మరో ఆసామి వద్ద జీతానికి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా, రెండు నెలల క్రితం పెద్ద కూతరు వివాహం జరిపించాడు. ఇందుకోసం రూ. 3 లక్షలు అప్పు చేశాడు. శుక్రవారం తన పత్తి చేనుకు మందు కొడతానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కాసేపటికి ఆయన భార్య కూడా వెళ్లింది. ఆమె కొంతదూరంలో కలుపు తీస్తుండగా యాకయ్య తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగాడు. వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతడికి భార్య శోభతో పాటు, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం ఆయన కటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని బంధువులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



మోడల్ స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మోడల్ స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ మండలం చౌడారం గ్రామంలోని మోడల్ స్కూల్‌లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధర్మభిక్షం నాయక్, బోడ నరేందర్ మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు నుంచి వచ్చే ఫ్లోరైడ్ నీటిని తాగుతున్నారని అన్నారు. కుళ్లిన కూరగాయాలతో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారని, ప్రహరీ లేక విద్యార్థినిలకు రక్షణ కరువైందని అన్నారు. ధర్నాలో శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమికులు


యాదాద్రిలో వివాహం చేసుకుంటున్న ప్రేమికులు

జనగామ టౌన్: ప్రేమించుకొని కులాంతర వివాహం చేసుకున్న ప్రేమికులు శుక్రవారం రక్షణ కోసం జనగామ డీసీపీని ఆశ్రయించారు. రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్‌కు చెందిన రాజులపాటి శ్రావణి, నర్మెట మండలం వెల్దండకు చెందిన అల్లెపు స్వామి యాదాద్రి దేవస్థానంలో వివాహం చేసుకున్నారు. అమ్మాయి తరుపు తల్లిదండ్రులు, బంధువుల నంచి ఇబ్బందులు ఉండడంతో డీసీపీకి ఫిర్యాదు చేశారు.

చెట్టును ఢీకొట్టిన కారు - తప్పిన ప్రమాదం


ప్రమాదానికి గురైన కారు

బచ్చన్నపేట: బచ్చన్నపేట నుంచి చేర్యాల వైపు వెళుతున్న కారు గుడి చెరువు సమీపంలో కల్వర్టు వద్ద శుక్రవారం సాయంత్రం చెట్టును ఢీకొట్టింది. అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు. కారులో చేర్యాలకు చెందిన పలువురు ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. వెనుక వస్తున్న మరో కారులోని వ్యక్తులు వీరిని బయటకు తీసి వెంట తీసుకెళ్లారు.

చీటింగ్ కేసులో ప్రభుత్వ ఉద్యోగికి జైలు శిక్ష

జనగామ టౌన్: ఒకే ప్లాట్‌ను ఇద్దరికి అమ్మిన ప్రభుత్వ ఉద్యోగికి జనగామ కోర్టులో శుక్రవారం ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జనగామకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి దేశబోయిన భిక్షపతి 2009లో యశ్వంతాపూర్‌కు చెందిన మేరుగు బాలరాజుకు జనగామ పట్టణంలో రూ.2 లక్షలకు ప్లాట్ విక్రయించాడు. తిరిగి ఇదే ప్లాట్‌ను మరొకరికి విక్రయించి మోసం చేశాడు. ఈ విషయంపై బాలరాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై సతీష్ భిక్షపతిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ నాగరాజు కేసు వాదించగా కోర్టు కానిస్టేబుల్ రవీందర్ సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రిన్సిపల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సంవత్సరం జైలు శిక్ష, రూ.5,000 వేల జరిమానా విధించారు.

తహసీల్దార్ ఎదుట ముగ్గురి బైండోవర్

జఫర్‌గఢ్ : మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన నల్ల తీగల వెంకన్న, రంగు యాదగిరి, జఫర్‌గఢ్‌కు చెందిన సముద్రాల లక్ష్మిని శుక్రవారం పాలకుర్తి ఎక్సైజ్ ఎస్సై ఎన్.పద్మ తహసీల్దార్ ఎం.మనోహరాచారి ఎదుట బైండోవర్ చేశారు. వీరు ఇప్పటికే ప్రభుత్వం నుంచి పునరావాసం పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో బెల్ట్ షాపులు, గుడుంబా కేంద్రాలను నిర్వహించిన వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించిందని, అయినా వారు మళ్లీ బెల్ట్ షాపులు, గుడుం బా విక్రయ కేంద్రాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వారిని లక్ష రూపాయాల వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నేడు విద్యుత్ కోత

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్‌ఘన్‌పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతు చేస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈఈ తారాచంద్ తెలిపారు. మండల పరిధిలోని 3 సబ్‌స్టేషన్ల పరిధిలో కోత అమలులో ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పిడుగు పాటుకు గేదె మృతి

గుండాల: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం రాత్రి పిడుగు పాటుకు బాకి చంద్రయ్యకు చెందిన గేదె మృతి చెందింది. దీంతో రూ.50 వేలు నష్టం వాటిల్లిందని, పేద కుటుంబానికి చెందిన తనను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు కోరారు.

మద్యం షాపులలో ఎక్సైజ్ తనిఖీలు

జనగామ, ఆంధ్రజ్యోతి: జిల్లాకేంద్రంలోని పలు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్‌లలో శుక్రవారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. దుకాణాల్లో మద్యం నిల్వలు, స్టాక్ రిజిస్టర్, ట్రాన్స్‌పోర్టు పర్మిట్లను తనిఖీ చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. తనిఖీలలో ఎక్సైజ్ సీఐ సీహెచ్ శేషగిరి రావు, ఎస్ఐలు పవన్, సుధీర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలి'

నర్మెట: విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని, వాటి సాధనకు కృషి చేయాలని నర్మెట ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మోడల్ కళాశాలలో ప్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందిరిని అలరించాయి. ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ దశ భవిష్యత్తుకు పునాది వంటిదని, ఎటాంటి తప్పిదం చేసినా జీవితంలో వెనుకడుగు వేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్, మత్తు, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గోపగోని రవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఆర్థికాభివృద్ధికి చేయూత



పి. నరేందర్, ఏపీఎం, బచ్చన్నపేట

ప్ర: బచ్చన్నపేట మండల సంఘాల వివరాలు చెబుతారా..

జ: మండలంలో మొత్తం కుటుంబాలు 11505, సంఘాలలో చేరిన కుటుంబాలు 11275, పేద, నిరుపేద కుటుంబాల సంఘాల సంఖ్య 5847, మొత్తం సంఘాల సంఖ్య 1004 కాగా సభ్యులు 11980 ఉన్నారు. రిజిస్టరైన గ్రామైక్య సంఘాలు 48 ఉంటాయి.

ప్ర: స్త్రీ నిధి రుణాలకు సంబంధించిన వివరాలు చెబుతారా..

జ: స్త్రీ నిధి పొందిన గ్రామైఖ్య సంఘాలు 41, స్త్రీ నిధి పొందిన సంఘాలు 49, స్త్రీ నిధి పొందిన సభ్యులు 96 కాగా రూ. 3.27 కోట్ల రుణం అందించాము. స్త్రీ నిధి ద్వారా 430 పాడి గేదెలు ఇప్పించాము. 47 కుటుంబాలకు రూ.23.50 లక్షల మైక్రో రుణాలు ఇప్పించాం. స్మార్ట్ ఫోన్‌ల కోసం రూ. 6 వేలు, సైకిల్ రుణాలు రూ. 5 వేల చొప్పున అందజేశాం. అలాగే గ్రూపుల సభ్యులు గుప్పెడు బియ్యం, హరితహారం, సీడ్‌బాల్స్ తయారీలో పాల్గొన్నారు.

ప్ర: ధాన్యం కొనుగోళ్లు ఏ మేరకు జరిపారు.

జ: గత రబీ సీజన్‌లో ఏడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. బచ్చన్నపేటలో 10,864 క్వింటాళ్లు, పోచన్నపేటలో 11,168 కేశిరెడ్డిపల్లిలో 13,200, కొన్నెలో 14,789, నాగిరెడ్డిపల్లిలో 10,590, కొడవటూరులో 16,300, పడమటి కేశ్వాపూర్‌లో 5698 మొత్తం ఏ-గ్రేడు 79,992, బి గ్రేడు 2638 క్వింటాళ్ల ధాన్యంను కొనుగోలు చేశాం. ఇందుకు సంబంధించి డబ్బులు కూడా చెల్లించాం.

- బచ్చన్నపేట

హలో..హలో..

బచ్చన్నపేట మండల అధికారుల ఫోన్ నెంబర్లు..

తహసీల్దార్ (విజయభాస్కర్)	- 76809 06627
ఎంపీడీవో (అనిత)	- 99893 36734
ఎస్సై (భరత్)	- 94409 04638
వైద్యాధికారి (అశోక్‌కుమార్)	- 99488 74250
ఏవో ఝాన్సీరాణి	- 72888 94741
ఎంఈవో - (జనార్దన్)	- 99128 88348

వెటర్నరి వైద్యులు..

బచ్చన్నపేట (హరికిషన్)	- 87909 97775
పడమటికేశ్వాపూర్ (రామారావు)	- 98855 31551
ఏపీవో (కిశోర్‌కుమార్)	- 70955 88281
ఈజీఎస్ ఈసీ (పర్శరామ్)	- 70955 13434
ఏపీఎం - (నరేందర్)	- 80082 01124

-బచ్చన్నపేట

పొంచి ఉన్న ప్రమాదం

- రక్షణ లేని ట్రాన్స్‌ఫారాలు
- తరచుగా ప్రమాదాలు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

గుండాల : గుండాల మండలంలోని అనేక గ్రామాల్లో ట్రాన్స్‌ఫారాలు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఇనుప కంచెను, గోడలను నిర్మాణం చేయకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని సీతారాంపురం బస్టాండ్ ప్రాంతంలో రక్షణ లేకుండా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గుండాల మండల కేంద్రంలోని కస్తూర్భా పాఠశాల, ఆదర్శ పాఠశాల ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ నిర్మించక పోవడంతో విద్యార్థుల తల్లి దండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ల వద్ద కంచె నిర్మాణాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



సీతారాంపురం బస్టాండ్‌లో రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్



గుండాల మండల కేంద్రంలోని కేజీబీవీ ఎదుట ఫెన్సింగ్ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్

రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి : స్వామి, మాసాన్‌పల్లి



ప్రజలకు ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణకు గోడలు ఏర్పాటు చేయాలి. ఫెన్సింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. తక్షణమే అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

ఎన్ని సార్లు చెప్పిన ఫలితం లేదు : గూడ మధు, సుద్దాల



ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం అయినా ఫలితం లేదు. అధికారులు ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

టీజేఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా రాజేష్ ఎన్నిక



జనగామఎడ్యుకేషన్ :తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్, ఉపాధ్యక్షులు సిద్దంశెట్టి సాజన్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా టీజేఎస్ఎఫ్ పట్టణ కన్వీనర్‌గా కోయల్‌కార్‌ను నియమిస్తున్నట్లు టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగృతి సంస్థను నిర్మాణాత్మకంగా పటిష్ఠం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.

బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్‌గా నరేష్

దేవరుప్పుల: బీజేవైఎం నియోజక వర్గ కన్వీనర్‌గా కామారెడ్డిగూడెంకు చెందిన మరాటి నరేష్‌ను నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు కోనేటి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు అంకితభావంతో కృషి చేస్తానన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడితో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బరాజశేఖర్, దొంగరి మహేష్, మండల అధ్యక్షుడు చింత సృజన్‌కుమీర్ పాల్గొన్నారు.

'మొక్కలు నాటి కాపాడుకోవాలి'



మోడల్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎస్సై

బచ్చన్నపేట: వృక్షాలు అనేవి నాగరికతకు చిహ్నాలని, వాటిని పెంచేందుకు కృషి చేసే ప్రతీ ఒక్కరు భవిష్యత్తు తరాల శ్రేయస్సును కోరుకునేవారుగా చెప్పుకోవచ్చని ఎస్సై ఎం. భరత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ ప్రాంతంలో వృక్షాలు అధికంగా ఉంటాయో అక్కడ వర్షాలు కురుస్తాయన్నారు. తద్వారా కరువు అనేది దరిచేరకుండా, పంటలు బాగా పండి ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. చెట్లు లేకుంటే ఉష్ణోగ్రతలు పెరిగి అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పోలీస్‌శాఖ తరుపున 3 లక్షలకు పైగా మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఆటో యూనియన్ జిల్లా అడ్‌హక్ కమిటీ ఎన్నిక



ఆటో యూనియన్ జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యులు

జనగామ టౌన్: జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ అడ్‌హక్ కమిటీ ఎన్నికను శుక్రవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ప్రిస్టన్ గ్రౌండ్‌లో జరిగిన ఎన్నికల్లో జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా జేరిపోతుల కుమార్, కోకన్వీనర్‌గా బాల్దె శ్రీశైలం, కర్రె రవి, బొట్ల ప్రసాద్, కడకంచి గట్టయ్య, మదార్, పన్నీరు లక్ష్మణ్, భాస్కర్, కుర్రెల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ కమిటీ ఎన్నిక

జనగామ ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే పరీక్ష పత్రాల పరిశీలన కోసం జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ కమిటీ ఎన్నిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య తెలిపారు. డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ చైర్మన్‌గా ఎస్.యాదయ్య, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (వెకెంట్), వైస్ చైర్మన్‌గా, బి.రాందాన్ సెక్రటరీగా, మాజీ అఫిషియో సభ్యులు శ్రీనివాస్, రవికుమార్‌ను నియమిస్తున్నట్లు యాదయ్య తెలిపారు. కమిటీ సభ్యులుగా రాందాన్, మధు, చంద్రభాను, రాంచంద్రారెడ్డి, రామకృష్ణ, గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, దయాకర్‌రెడ్డి, కృష్ణవేణి, ప్రభాకర్‌రెడ్డి, జాన్‌బన్నీ, సంపత్‌ను నియమించినట్లు తెలిపారు.

'సమస్యల పరిష్కారానికి సహకరించాలి'

రఘునాథపల్లి రూరల్ : గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మండలంలోని ఆయా శాఖల అధికారులు సహకరించాలని అప్పుడే సమస్యలు పరిష్కార మవుతాయని గోవర్ధనగిరి సర్పంచ్ దుస్స వెంకన్న అన్నారు. శుక్రవారం అధికారుల గ్రామ సందర్శన కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఏడాదిన్నరగా సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫారం బిగించకుండా పడి ఉందని, సంబంధిత అధికారులు సహకరించాలని కోరారు. అంతకు మందు అధికారులు గ్రామంలోని డీలర్ షాపులను, అంగన్‌వాడీ సెంటర్‌పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఈవోపీఆర్డీ గంగా భవాని, ఏఈవో సుప్రజ్యోతి, కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

గిరికె తాటి మొక్కల పంపిణీ

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరులో శుక్రవారం గౌడ కులాల ప్రతినిధులకు సర్పంచ్ భోనగిరి నర్సింహ గిరికె తాటి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరికె తాటి మొక్కలు పెరిగితే చెట్టు ఎక్కాల్సిన అవసరం లేదని, కింద ఉండి కల్లు గీయవచ్చని తెలిపారు. కల్లుగీత కార్మికులు తరచూ ప్రమాదాల భారిన పడుతున్నారని అందువల్ల ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవ చూపి రాజమండ్రి నుంచి ఈ మొక్కలను తెప్పించారన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు చంద్రగిరి కొమురయ్య, గొడిషాల వెంకన్న, పెదగోని సిద్ధయ్య, గొడిషాల బాలరాజు, ఉడ్గుల ప్రభాకర్, సంజీవ పాల్గొన్నారు.

టీపీసీసీ రాష్ట్ర ఓబీసీ కోకన్వీనర్‌గా మల్లేశం

జనగామ టౌన్: టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర కమిటీ కోకన్వీనర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన చింతకింది మల్లేశం నియమితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ రాష్ట్ర శాఖ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చింతకింది మల్లేశ్ మాట్లాడుతూ ఓబీసీ వర్గాల్లో పార్టీ ప్రతిష్ఠ పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, పొన్నాల వైశాలి, మురళీకృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న మల్లేశం

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

తరిగొప్పుల: శనివారం నుంచి 18వ తేదీ వరకు తరిగొప్పుల మండలంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఏపీవో రాజకరుణ శుక్రవారం తెలిపారు. శనివారం బొంతగట్టునాగారం, అక్కరాజుపల్లి, 14న అంక్షాపూర్, బొత్తలపర్రె, 18న సోలిపూర్, తరిగొప్పుల, అబ్దుల్‌నాగారం, నర్సాపూర్, పోతారం గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

‘కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం’

లింగాలఘణపురం: రోడ్డు నిర్మించే కాంట్రాక్టర్ గడువు ముగిసినా నిర్లక్ష్యం చేయడంపట్ల కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని టీడీపీనాయకుడు గట్టు ప్రసాద్‌బాబు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుడు కానుగంటి మల్లయ్యను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రానికి రోడ్డుసౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించకోవడం లేదన్నారు. కాంట్రాక్టర్ల గడువు ముగిసినా లింగాలఘణపురం- నెల్లుట్ల, లింగాలఘణపురం-కొత్తపల్లి, లింగాలఘణపురం-కళ్లెం రోడ్లను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆయన వెంట నీలంభిక్షపతి, వృకోధర్‌రెడ్డి, గోసంగికిష్టయ్య, వేమళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

గొర్రెల ఎంపికలో జాగ్రత్తలు అవసరం



డాక్టర్ వి.అశోక్‌కుమార్, ఏడీ, పశువుల ఆస్పత్రి, ఘన్‌పూర్

ప్ర: సబ్సిడీ గొర్రెల ఎంపికలో ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?

జ: 12 నుంచి 18 నెలల వయసున్న ఎలాంటి వ్యాధులు లేని చలాకీగా ఉన్న గొర్రె పిల్లలను ఎంపిక చేసుకోవాలి. ప్రతీ 20 గొర్రెలకు ఒక గొర్రె పొట్టేలు ఉండాలి. పొట్టేలు వయసు 18 నెలల నుంచి 24 నెలల వరకు ఉండాలి.

ప్ర: వీటి వయసు నిర్ధారణ ఎలా చేయాలి?

జ: గొర్రెల దవడ ముందు పళ్ల పెరుగుదలను బట్టి వయసు నిర్ధారణ చేయవచ్చు. ఒక ఏడాది గొర్రెకు 2 పళ్లు, 2 ఏళ్లకు 4 పళ్లు ఉన్నాయో లేదో చూడాలి.

ప్ర: జీవాల రవాణాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి?

జ: వాహనంలో ప్రతీగొర్రెకు 2.6 చ.అ.ల స్థలం ఉండాలి. తక్కువ ఉంటే ఒకదానిపై మరోటి పడి చనిపోయే అవకాశం ఉంటుంది. గొర్రెల రవాణ రాత్రి వేళ మాత్రమే చేయాలి.

- స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్

కల్వర్టుల నిర్మాణం పూర్తయ్యేనా..?

● నత్తనడకన సాగుతున్న పనులు ● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

జఫర్‌గడ్: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న నూతన కల్వర్టుల నిర్మాణ పనులు మధ్యలోనే ఆగి పోయాయి. నామమాత్రంగా కొనసాగుతున్న పనులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టుల నిర్మాణ పనుల్లో జాప్యం జరగడానికి అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం శివారులోని వర్ధన్నపేట- జఫర్‌గడ్, స్టేషన్ ఘన్‌పూర్- జఫర్‌గడ్ ప్రధాన రహదారిపై ఉన్న 5 కల్వర్టుల పనులను అధికార పార్టీకి చెందిన ఓ కాంట్రాక్టర్ దక్కించుకున్నట్లు ప్రచారం సాగుతుంది. ఎప్పుడో వేసవిలో మొదలు పెట్టిన పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. రెండు కల్వర్టులకు మాత్రమే కొంత వరకు పనులు జరిగాయి. మరో రెండు కల్వర్టుల పనులను ఇంత వరకు కాంట్రాక్టర్ ప్రారంభించలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మరో కల్వర్టును బెడ్ బేసి వదిలి వేశారు. నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టుల దగ్గర వాహనాలు వెళ్ళడానికి వీలుగా రోడ్డును మళ్లించారు. మామూలు చినుకులకు ఇరుకుగా ఉన్న డైవర్షన్ రోడ్లు కొట్టుకు పోయిన సందర్భాలు ఉన్నాయి. కల్వర్టుల నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయో ఆ దేవుడికే తెలుసని ప్రయాణికులు అంటున్నారు. కాంట్రాక్టర్ ఇస్తున్న ముడుపులకు ఆశ పడుతున్న అధికారులు పనుల నిర్మాణంలో జాప్యం జరుగుతున్నా ఎవరూ నోరు మెదపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



మధ్యలో ఆగిపోయిన కల్వర్టు నిర్మాణం

కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి : టి. కుమార్, జఫర్‌గడ్



అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయక పోయినా, నాసి రకం పనులు చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టి ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలి. అలాగైనా గుత్తేదార్లు మంచిగా, వేగంగా పనులు చేసే అవకాశం ఉంది.

పనులు త్వరగా పూర్తి చేయాలి : కె. కొమురయ్య, సాగరం



మధ్యలో నిలిచిపోయిన కల్వర్టులతో పాటు, ఇంకా ప్రారంభం కాని కల్వర్టుల నిర్మాణ పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలి. డైవర్షన్ రోడ్డుపై వాహనాలు రావడం ఇబ్బందిగా ఉంది. రాత్రిపూట ఈ రోడ్లపై ప్రయాణించాలంటే భయంగా ఉంది.

గౌడ ఐక్యసాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా నర్సయ్యగౌడ్



లింగాలఘణపురం: గౌడ ఐక్య సాధనసమితి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని నవాబుపేటకు చెందిన బూడిది నర్సయ్యగౌడ్‌ను నియమిస్తున్నట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు నారాయణగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

16న గణేష్ మట్టివిగ్రహాల తయారీపై శిక్షణ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 16న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మార్సీలో డీఈవో ఎస్.యాదయ్య నేతృత్వంలో గణేష్ మట్టివిగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డీఎస్వో గౌసియా బేగం తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉదయం 9.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో విగ్రహాల తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇస్తారన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి స్కూల్‌కు 10 మంది చొప్పున తప్పక హాజరు కావాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలనే వాడాలన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు సకాలంలో హాజరుకావాలన్నారు.

తెలంగాణ విద్యార్థి పరిషత్ మండలాధ్యక్షుడిగా శివాజీ



పాలకుర్తి: తెలంగాణ విద్యార్థి పరిషత్ మండల అధ్యక్షుడిగా పాలకుర్తికి చెందిన జీడి శివాజీని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ప్రశాంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల సాధన కోసం పోరాడుతానని అన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన నాయకులకు శివాజీ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

కొడకండ్ల: నేడు ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో దైవాదీనం తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధిపై సమీక్ష నిర్వహించనున్నందున అన్నిశాఖల అధికారులు, ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు, కోఆప్షన్‌మెంబర్లు తప్పని సరిగా సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

‘పాపన్న జయంతి ఉత్సవాలను ఊరూరా జరపాలి’

పాలకుర్తి: సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఊరూరా నిర్వహించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాల ప్రచారయాత్ర పాలకుర్తికి చేరింది. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ పాపన్న చరిత్రను నలుదిశలా చాటిచెప్పేందుకే ఈ యాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి వెంకటమల్లు, కమ్మగాని రమేష్, కొండయ్య, నాగన్న, మదార్, ఉప్పలయ్య, కొంరయ్య, బత్తిని పర్శరాములు పాల్గొన్నారు.

‘నాటిన ప్రతీ మొక్కను కాపాడాలి’

చిలుపూర్: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకుంటేనే వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని చిలుపూర్ ఎస్సై ఎం.కరుణాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ జోడుముంతల బుచ్చిరాములు ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడ మొత్తం చెట్లపైనే ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో పోలేపల్లి రంజిత్‌రెడ్డి, ఎంపీటీసీ మోతె ఎలీషారవీందర్, ఉపసర్పంచ్ దేవేందర్, లోడెం రవీందర్, పోతన రాజబాబు, కిమానీ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: హరితహారంలో నాటిన మొక్కలను ఎండిపోకుండా సంరక్షించాలని ఎంపీడీవో గొడిశాల రవీందర్‌గౌడ్ అన్నారు. ఆయన ఇక్కడ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. సమావేశంలో ఈజీఎస్ ఏపీవో టి.సుబ్రమణ్యం, ఈసీ కిరణ్, టీఏలు స్వరూప, యాకయ్య, రజియా తదితరులున్నారు.

పాలకుర్తిలో..



విస్నూరులో మొక్కలు నాటుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు

పాలకుర్తి: మండలంలోని విస్నూరు గ్రామంలోని జడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడినప్పడే అవి మనల్ని కాపాడుతాయన్నారు. ముఖ్యంగా అన్ని రకాల పండ్లు, నీడనిచ్చే మొక్కలను విద్యార్థులు కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ‘ఎర్రబెల్లి’ పరామర్శ

పాలకుర్తి: మండలంలోని పాలకుర్తి, అయ్యంగారిపల్లి, మైలారం గ్రామాల్లో అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన బాలనిసోంమల్లు, కాసోజు సత్తయ్య, ఎర్రవెంకట య్య, గుగులోతురుక్కమ్మల కుటుంబసభ్యులను ఎమ్మెల్యే దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు.

కొడకండ్ల: మండలంలోని రంగాపురానికి చెందిన కుందూరు మాధవరెడ్డి (70) శుక్రవారం ఉదయం మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



పాలకుర్తిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

‘విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి’

పాలకుర్తి: సెప్టెంబర్ 17 విమోచనదినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి దొంగరి మహేందర్ హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన కేసీఆర్ అధికారం చేపట్టగానే మరిచిపోడం సరికాదన్నారు. అనంతరం ఆర్ఐ ప్రసూనకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, రవికుమార్ తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

చిలుపూర్: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో ఇటీవల మృతిచెందిన జనగామ వెంకటయ్య, మామిడాల రవీందర్‌రెడ్డిల కుటుంబసభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. శుక్రవారం ఆయన మృతుల కుటుంబసభ్యులైన టీఆర్ఎస్ మండల అధికారప్రతినిధి జనగాం యాదగిరి, మామిడాల లింగారెడ్డిలను పరామర్శించారు. ఆయన వెంట ఇల్లందుల సుదర్శన్, సర్పంచ్, ఎంపీటీసీలు సమ్మయ్య, సంపత్‌కుమార్, రమేష్, జగన్నాథం, తిరుపతి, గంగరాజు, ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, గజ్జెల దామోదర్ తదితరులున్నారు.



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అరూరి

'నీతి కథలతో నైతిక విలువల పెంపు'

రఘునాథపల్లి/ రఘునాథపల్లి రూరల్: విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడానికి మిషన్ ఎథికల్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 175 పాఠశాలల్లో ఈ నెల 14న నీతి కథల పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా ప్రతినిధి గుగ్గిళ్ల రవికుమార్ తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మిషన్ ఎథికల్ ఇండియా నైతికత జీవన విధానంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. ఐదు సంవత్సరాల క్రితం మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన కేశిపెద్ది నర్సింహరాజు స్థాపించిన ఈ సంస్థకు ప్రపంచ దేశాల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రవాస భారతీయుడు తాడూరు శ్రీనాథ్ 175 పాఠశాలల్లో నిర్వహించే నీతి కథల ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రూ.1.75 లక్షల నగదును విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 15న నీతికథల పోటీల్లో ప్రతి పాఠశాల నుంచి గెలుపొందిన విద్యార్థులకు నగదుతో పాటు ప్రశంసాపత్రాలను మిషన్ ఎథికల్ ఇండియా వ్యవస్థాపకుడు కేశిపెద్ది నర్సింహరాజు అందిస్తారని వివరించారు. నీతి కథల పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆయన సూచించారు.



ఖిలాషాపూర్ హైస్కూల్‌లో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో మాట్లాడుతున్న బాలిక

'ప్రభుత్వ వైద్యసేవల్లో ఆర్ఎంపీలు, పీఎంపీలు భాగస్వాములు కావాలి'

నర్మెట: గ్రామీణ ప్రాంతాల్లో మిజిల్స్, పైలేరియా నివారణకోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీలు, పీఎంపీలు భాగస్వాములు కావాలని ఆసంఘం జిల్లాఅధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో సంఘం సమావేశాన్ని మండలాధ్యక్షుడు భూశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ఆర్ఎంపీలు, పీఎంపీలు శిక్షణ తరగతులకు సకాలంలో హాజరై వాటిని వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ వైద్యులను గుర్తించి ప్రభుత్వం త్వరలో సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా రమేష్, జిల్లా కోశాధికారి మంతెన రమేష్, మంగ రామకృష్ణ, మండల ప్రధానకార్యదర్శి బిజ్జ సత్యనారాయణ, ఎదునూరి రాజు, మహేశ్వరం శ్రీనువాస్, జినుక రవీందర్ తదితరులున్నారు.

జిల్లా హజ్ యాత్రికులకు సన్మానం

జనగామ టౌన్: హజ్ యాత్రకు వెళ్లే జనగామ జిల్లా ముస్లిం హజ్ యాత్రికులను శుక్రవారం జిల్లాకేంద్రంలోని జామియా మజీద్‌లో ఘనంగా సన్మానించారు. హజ్ యాత్రికులు యాత్ర విజయవంతంగా ముగియాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రెసిడెంట్ మజీబుర్ రహమాన్, ముజీతాయిద్, ఖాదర్ షరీఫ్, అర్షద్‌ఉర్ రహమాన్, అన్వర్ షరీఫ్, జావీద్, జహంగీర్, మత పెద్దలు పాల్గొన్నారు.

హరితహారంలో మొక్కలు నాటిన డీఏవో

దేవరుప్పుల: మండలకేంద్రంలో శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి వీరూనాయక్ హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతుల వ్యవసాయ భూమిలో గట్లపై టేకు మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు 60వేల టేకుమొక్కలు రాగా 15వేల మొక్కలను నాటించామన్నారు. అలాగే పీఎంఫసల్‌బీమా ఇన్సూరెన్స్ పథకం కింద వరిపంటకు ఎకరాకు రూ.580 అవుతుందని 31 వరకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏవో కరుణాకర్, ఏఈవో సాగర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎండీఏ'ను పరిశీలించిన వైద్యాధికారి

కొడకండ్ల: మండల వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రాంలో భాగంగా పైలేరియా నివారణకు ప్రభుత్వం అందించే టాబ్లెట్ల పంపిణీకార్యక్రమాన్ని రేగులతండాలో నిర్వహిస్తుండగా మండల వైద్యాధికారి డాక్టర్ కుడికాల భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో డీఈసీ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగుతోందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై 24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్నాం

అన్ని జైళ్లను ఆధునీకరిస్తున్నాం..

గణనీయంగా తగ్గిన నేరస్తుల సంఖ్య

రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ



సెంట్రల్ జైలు ఆవరణలో పర్యటిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ నర్సింహ

వరంగల్ అర్బన్ క్రైం : తెలంగాణలోని అన్ని జైళ్లలో శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలు మానసికంగా, శారీరకంగా కుంగిపోకుండా ఉండేందుకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ అన్నారు. ఇటీవల ఐజీగా పదోన్నతి పొందిన ఆయన శుక్రవారం వరంగల్ సెంట్రల్ జైలుకు తొలిసారిగా వచ్చారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి జైలులో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జైలు ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఐజీ మాట్లాడుతూ రాష్ట్ర జైళ్ల శాఖ విధి విధానాల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు.

డీజీ వీకే సింగ్ నేతృత్వంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఖైదీల సంక్షేమం కోసం పలు సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. ఖైదీల మానసిక పరివర్తనలో మార్పు తేవడానికి 'ఉన్నతి' కార్యక్రమం చేపట్టడంతో విడుదలైన వారు జైలుకు రావాలంటేనే అనాసక్తి చూపుతున్నారన్నారు. అలాగే జైళ్లలో ఖైదీల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. 2016లో కేసీఆర్ ప్రభుత్వం 250మంది ఖైదీలకు సత్ప్రవర్తన కింద క్షమాభిక్ష పెట్టి విడుదల చేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జైళ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.10కోట్ల ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయగా జిల్లా జైళ్లు, సబ్ జైళ్లలో సీసీకెమెరాలు, వైర్‌లెస్ సెట్లు, అధునాతన సాంకేతిక పరికరాలు అమర్చినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని జైళ్లు కారాగారాలుగా కాకుండా కర్మాగారాలుగా విలసిల్లుతున్నాయని ఐజీ నర్సింహ తెలిపారు. ఇక్కడ తయారైన స్టీల్, ఉడ్ ఫర్నిచర్, డ్రరీస్ దేశ వ్యాప్తంగా 'మైనేషన్' పేరుతో మంచి విక్రయాలు జరుగుతున్నాయన్నారు. గతంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో 3 పెట్రోల్ పంపులుఉండగా, ఇప్పుడు 15కు చేరాయని, మరికొద్ది రోజుల్లో 100 పెట్రోల్ పంపులకు చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జైళ్లలో వందకు వంద శాతం అక్షరాస్యత కార్యక్రమం చేపడుతూ గ్రాండ్ విజన్‌లో భాగంగా ఎంప్లాయిమెంట్ జనరేట్ చేస్తున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఖైదీల కుటుంబాలకు, పిల్లల పెళ్లిళ్లు, చదువులకు రుణాలు ఇచ్చే సదుపాయం లేదని గుర్తు చేశారు. జైళ్ల శాఖ పెట్రోల్ పంపులలో విడుదలైన ఖైదీలకు పట్టణాల్లో రూ.12వేలు గ్రామీణ ప్రాంతాల్లో రూ.9వేల వేతనం ఇస్తున్నామని చెప్పారు. అలాగే 2018లో కొందరు క్రమశిక్షణ కలిగిన ఖైదీల విడుదల కోసం డీజీ ప్రత్యేక కమిటీని వేశారన్నారని ఆయన వివరించారు. అలాగే చర్లపల్లిలో కారాగారంలో నడుస్తున్న 'ఆయుర్వేద విలేజ్' ద్వారా నెలకు రూ.4లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. కాగా, విడుదలైన ఖైదీలకు జైళ్ల శాఖ ఆశాజ్యోతిగా వెలుగుతుందని ఐజీ నర్సింహ పేర్కొన్నారు.

16న రూరల్ జిల్లాకు సీఎం కేసీఆర్

సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన

వరంగల్ రూరల్ జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత?



వరంగల్ రూరల్, ఆంధ్రజ్యోతి : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈ నెల 16న వరంగల్ రూరల్ జిల్లాకు రానున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పర్యటన ఖరారైంది. సంగెం మండలంలోని చింతలపెల్లి గ్రామంలో ఏర్పాటుచేయనున్న టెక్స్‌టైల్ పార్కు శంకుస్థాపనకు సీఎం వస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. 1200 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే టెక్స్‌టైల్ పార్కుకు ఇప్పటికే స్థల సేకరణ సహా మిగతా పనులన్నింటినీ అధికారులు పూర్తిచేశారు. శంకుస్థాపన తర్వాత పనులు శరవేగంగా సాగనున్నాయి. ఈ పార్కుతో లక్ష మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే తెలంగాణ నుంచి సూరత్, ఇతర ప్రాంతాలకు ప్రతీ ఏటా జరిగే వలసలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి చేనేత కార్మికుల బతుకులను బాగు చేయాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలు చేనేతలకు ఉపాధి కల్పించేవిధంగా ఉన్నాయి. పాఠశాలలు, కళాశాలలు హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు,రంజాన్, క్రిస్మిస్ పర్వదినాల సందర్భంగా వారికి అందించే దుస్తులను అందించే బాధ్యతలను స్థానిక నేతన్నలకు అప్పగిస్తున్నారు. ఈక్రమంలో రూరల్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కును ప్రారంభిస్తే లక్ష మందికిఉపాధితో పాటు జిల్లాకు పార్కు తలమాణికం కానుంది.

జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత..

టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన అనంతరం నిర్వహించే బహిరంగ సభలో సీఎం రూరల్ జిల్లా కేంద్రంపై స్పష్టత ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మొగిలిచర్లలో కలెక్టరేట్‌ఏర్పాటును ఉపసంహరించుకున్న ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని అజంజాహి మిల్లులో ఖరారు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు 16న స్పష్టమైన ఆదేశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

ఎట్టకేలకు పరిశ్రమకు అడుగులు..

జిల్లాలో వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి. టెక్స్‌టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు అందిస్తున్నందున కేంద్ర జౌళి శాఖ మంత్రి స్మృతిఇరానీని సైతం శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని బీజేపీ నేతలు అంటున్నారు. కేంద్ర మంత్రిని ఆహ్వానించకపోతే శంకుస్థాపనను అడ్డుకుంటామంటున్నారు.

కోటగుళ్ల శిల్పసంపద అద్భుతం

అమెరికా ప్రొఫెసర్ వ్యాగనర్

గణపురం(జయశంకర్ జిల్లా) : గణపురం మండల కేంద్రంలో కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల(గణపేశ్వరాలయం) శిల్ప కళా సంపద అద్భుతమని అమెరికా ప్రొఫెసర్ ఫిలప్ బి వ్యాగనర్ అన్నారు. పురావస్తుశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ రంగాచార్యులతో కలిసి శుక్రవారం ఆయన కోటగుళ్లను సందర్శించారు. అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీకి చెందిన తాను డక్కన్ హెరిటేజ్ ఫౌండేషన్ సహకారంతో గైడ్ ఆన్ కాకతీయ మాన్యుమెంట్స్ అనే పుస్తక రచనలో భాగంగా కోటగుళ్లను సందర్శించడం జరిగిందని తెలిపారు.

కాకతీయుల శిల్ప సంపదకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి టూర్ గైడ్ అండ్ కాకతీయ హెరిటేజ్ బుక్‌ను తయారు చేస్తున్నామని ఆయన చెప్పారు. దానిలో భాగంగా పురాతన ఆలయాల వివరాలు తెలుసుకోవడంతో పాటు వాటి చిత్రాలను పుస్తకంలో పొందుపర్చడానికి ఫొటోలు తీస్తున్నామన్నారు. ఇందుకోసం అనుభవజ్ఞులైన ఫొటోగ్రాఫర్లను హంపీ నుంచి తీసుకురావడం జరిగిందని ప్రొఫెసర్ ఫిలప్ బి వ్యాగనర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సురేంద్రనాథ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే విజయం

వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్



మాట్లాడుతున్న బీవీ పట్టాభిరామ్

నిట్‌క్యాంపస్(కాజీపేట) : విద్యార్థులు ఏ రంగంలో ఎదగాలనుకున్నా ఆత్మవిశ్వాసం ఉంటేనే విజయం సాధిస్తారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ అన్నారు. కాజీపేటలోని నిట్ ఆడిటోరియంలో శుక్రవారం సామాజిక సంస్థ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మూడు రోజుల వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల కార్యక్రమం ప్రారంభమైంది. సంస్థ నిర్వాహకుడు గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీవీ పట్టాభిరామ్ హాజరై మాట్లాడారు. కష్టపడటంలో విద్యార్థులు రాజీ పడకూడదని అన్నారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకునే మార్గాలను అవలంభించాలని సూచించారు. ఎవరైనా మానసిక స్థితిగతులను క్రమపద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు.

నిట్ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కెరియర్‌లో ఎదగాలంటే నిరంతర కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయకుమార్, కార్పొరేటర్ గుండా ప్రకాశ్‌రావు, ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు, డాక్టర్ చిరంజీవి, జగన్ గురూజీ, ఇంపాక్ట్ శిక్షకులు కొత్తగట్టు అశోక్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు

మూడు రోజులు సెలవులు

వరంగల్ టౌన్ : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ ఛైర్మన్ కొంపల్లి ధర్మరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాధారణ సెలవు, సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్‌కు సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా రైతులు గమనించాలని ఆయన కోరారు.

ఎస్సారెస్పీ కాదు...టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ

● ప్రజల పక్షాన మాట్లాడితే ప్రాజెక్టులను అడ్డుకున్నట్టా.. ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

కలెక్టరేట్(వరంగల్ అర్బన్): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టింది ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కాదని... అది టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. గత మూడు రోజులుగా ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. హన్మకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి వ్యతిరేకం కాదని...పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం వృథా చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణకే తలమాణికం అయిన శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే అన్యాయం జరిగిందన్నారు. మహారాష్ట్రతో 'మహా'ఒప్పందం అన్న టీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి చూస్తోందన్నారు. తుమ్మిడిహట్టి నుంచి 160 టీఎంసీల నీటిని తెలంగాణ వాడుకోవడానికి మహారాష్ట్ర అభ్యంతరం తెలుపలేదన్నారు. తుమ్మిడిహట్టి ఎత్తు పెంచితే 1800 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని ఎత్తు 148 అడుగులకు ఒప్పుకోవడం వలన తెలంగాణ ప్రజలు భారీ ఎత్తున నష్టపోవాల్సి వస్తోందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తిచేయని తెలంగాణసర్కార్ రీడిజైన్ పేరుతో ఆంధ్రావాళ్ళకు కాంట్రాక్ట్‌లు అప్పగిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయండని అడిగితే ప్రతిపక్షాలు ప్రాజెక్ట్‌లు అడ్డుకుంటున్నాయని అనడం సరైంది కాదన్నారు. కుట్రపూరిత ఆలోచనలతో ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నేరేళ్ళ ఘటన జరిగిన నెలరోజులకు మంత్రి కేటీఆర్ వెళ్ళడం సిగ్గుచేటన్నారు.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ మల్లేశం మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారంలోకి రాకముందు ప్రజల అభిప్రాయంమేరకే నిర్ణయాలు తీసుకుంటానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా ధనాన్ని దండుకోవడం కోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు ప్రారంభించారని అనుమానం వ్యక్తం చేశారు. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ విఫలమయ్యారని, రాజరిక పాలన తప్ప ప్రజాస్వామ్య పాలన రాష్ట్రంలో లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొండెం మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి అశోక్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోతు సంతోష్ నాయక్, మార్గం సారంగం, బైరపాక ప్రభాకర్, సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేరేళ్ల ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి

శ్రీరాంసాగర్ కాదు.. సీఎం రాజకీయ పునరుజ్జీవ సభ : మాజీ చీఫ్ విప్ గండ్ర



మాట్లాడుతున్న గండ్ర

వరంగల్ సిటీ : సిరిసిల్ల జిల్లా నేరేళ్లలో దళితులు, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అమానుషదాడులపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరపాలని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ వడ్డెపల్లిలోని తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడారు. నేరేళ్ల ఘటనపై కాంగ్రెస్ నిరసన తెలిపితే రాద్ధాంతం అన్న మంత్రి కేటీఆర్.. ఎస్ఐని ఎందుకు సస్పెండ్ చేశారో తెలపాలన్నారు. కాంగ్రెస్ నేతలను టూరిస్టులన్న కేటీఆర్.. ఇప్పుడేం చెబుతారని ప్రశ్నించారు. ఎస్ఐ సస్పెండ్‌తో సరిపోదని సిరిసిల్ల ఎస్పీని సస్పెండ్ చేయాలని రమణారెడ్డి డిమాండ్ చేశారు. 2గంటల పాటు మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. నేరేళ్ల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ డౌన్‌ఫాల్ అవుతుందని, కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి సీఎం కేసీఆర్ శ్రీరాంసాగర్ పునరుజ్జీవ సభ నిర్వహించారని రమణారెడ్డి విమర్శించారు. పోచంపాడు సభను కేసీఆర్ రాజకీయ పునరుజ్జీవం కోసం పెట్టుకున్న సభగా అభివర్ణించారు. నాడు టీఆర్ఎస్‌ను దూషించి పదవుల కోసం ఆ పార్టీలో చేరిన తలసాని శ్రీనివాస్ యాదవ్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు నైతికతను మరిచి ఇతరులను దూషిస్తున్నారని మండిపడ్డారు.

నేతలు పశ్చాతాపపడుతున్నారు..

కాంగ్రెస్‌లోకి తిరిగి డి.శ్రీనివాస్ వస్తున్నారనే ప్రచారంపై రమణారెడ్డి స్పందిస్తూ.. టీఆర్ఎస్‌లోకి వెళ్లిన కాంగ్రెస్ నేతలంతా పశ్చాతాపపడుతున్నారని అన్నారు. 'ఘర్ వాపసీ' ఆరంభం కానుందని రమణారెడ్డి మీడియా ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

101 కిలోల ఎండు గంజాయి పట్టివేత

ఆరుగురు నిందితుల అరెస్టు

పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడి



స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితుల అరెస్టు చూపిస్తున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్ అర్బన్ క్రైం: వరంగల్ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన నార్కొటిక్స్ విభాగం పోలీసులు రూ.5లక్షల విలువైన ఎండు గంజాయిని పట్టుకున్నట్లు పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు తెలిపారు. హన్మకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని ప్రదర్శించి నిందితుల అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన బానోతు సక్రూ, మెరుగు గణేష్ అలియాస్ గణపతి, నర్సంపేట మండలం ముత్తోజీపేట కొండసముద్రంకు చెందిన దరావత్ వీరన్న, నర్సంపేట మండలం దాసరిపల్లెకు చెందిన ముద్దం చిన్నమల్లు, కూకట్ల ఐలయ్యలతో పాటు శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రూపిరెడ్డి బుచ్చిరెడ్డిలు గత ఖరీఫ్ సీజన్‌లో తమ వ్యవసాయ భూముల్లో పత్తి, మిరప పంటల్లో మిశ్రమ పంటగా గంజాయిని సాగు చేశారు. అయితే గంజాయిని శుద్ధిచేసి ఇళ్లలో భద్రపర్చారు.

ఇటీవల కమిషనరేట్ పరిధిలో ఏర్పడిన నార్కొటిక్స్ అధికారులకు పక్కా సమాచారం అందడంతో స్థానిక పోలీసు సిబ్బంది సహకారంతో గంజాయి సాగుదారుల ఇళ్లపై మూకుమ్మడిగా దాడులు చేశారు. ఈ దాడుల్లో దీక్షకుంటలో 42కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అదేవిధంగా నర్సంపేట దాసరిపల్లిలో 39కిలోల గంజాయిని పట్టుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పత్తిపాక గ్రామంలో 20కిలోల గంజాయిని పట్టుకుని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొత్తంగా ఆరుగురు వ్యక్తుల నుంచి 101కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు సీపీ వెల్లడించారు. ఈ మేరకు గంజాయి సాగుదారులను అదుపులోకి తీసుకుని విచారించగా వ్యవసాయ భూముల్లో సాగు చేసిన గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు కొనుగోలు చేసి తీసుకెళ్తారని చెప్పారన్నారు. డీజీపీ అనురాగ్‌శర్మ ఆదేశాల మేరకు కమిషనరేట్‌లో నార్కొటిక్స్ విభాగం ఏర్పాటు చేశామని, కొద్ది రోజుల్లోనే సత్ఫలితాలు వస్తున్నాయని సీపీ సంతోషం వ్యక్తం చేశారు. కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు జరిపినా లేదా పండించినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం గంజాయితో పట్టుబడిన వారిపై కేసు తీవ్రత ఆధారంగా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. కాగా, గంజాయి పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు. ఈ సమావేశంలో కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ ఇస్మాయిల్, నర్సంపేట రూరల్, అర్బన్ సీఐలు బోనాల కిషన్, కొత్తదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.







నవదంపతులను ఆశీర్వదిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు నాయిని, అల్లోల, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

స్పీకర్ కుమారుడి వివాహానికి సీఎం

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి చిన్నకుమారుడు క్రాంతికుమార్ వివాహానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ కేఎల్‌సీసీ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వివాహ మహోత్సవానికి కేసీఆర్ హాజరై నవదంపతులు క్రాంతికుమార్, నవ్యలను ఆశీర్వదించారు. అలాగే మంత్రులు కేటీఆర్, ఈటల రాజేందర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, రసమయి బాలకిషన్, సినీ ప్రముఖులు రామోజీరావు, చిరంజీవి, సుమన్, బ్రహ్మానందంతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నవదంపతులను ఆశీర్వదించారు.

మహాకాళిగా రుద్రేశ్వరుడు

శ్రావణ శుక్రవారం ప్రత్యేక అలంకరణ

మంచిర్యాల కలెక్టర్ దంపతులు

వరంగల్ కల్చరల్ : వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో పవిత్ర శ్రావణ మాసంలో శుక్రవారం వేళ రుద్రేశ్వరుని హరిద్రాచూర్ణ కుంకుమలేపనంతో మహాకాళి ఆకారంగా అలంకరింపచేసి భక్తుల దర్శనానికి అనుమతించారు. ఆలయ వేదపండితుడు గంగు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో మహాకాళి ఆకారంలో పరమశివున్ని కాళి, సరస్వతి, మహాలక్ష్మి దేవతగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో అమ్మవారిని దర్శించిన భక్తులందరికీ ధన, కనక వస్తు, వాహనాలు సమకూరి దరిద్ర బాధలన్నీ తొలగిపోతాయని గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమ, వస్త్రాలు, గాజులు కానుకగా సమర్పించారు. వేయి స్తంభాల రుద్రేశ్వరాలయాన్ని శుక్రవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





సమావేశంలో మాట్లాడుతున్న పోటీల నిర్వాహకుడు ఊరుగొండ చంద్రశేఖర్

వరంగల్‌లో జాతీయ స్థాయి కరాటే పోటీలు

మామునూరు(వరంగల్): గ్రేటర్ వరంగల్‌లోని మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 13వ తేదీన నాలుగో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు గురు షాటోకాన్ కరాటే అకాడమీ చైర్మన్, పోటీల నిర్వాహకుడు ఊరుగొండ చంద్రశేఖర్ తెలిపారు. ఖిలావరంగల్ మండలం తిమ్మాపురం శివారులోని వీఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీల్లో ఢిల్లీ, ముంబయి, పంజాబ్, హరియాణా, చండీఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన సుమారు 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. స్పారింగ్ విభాగంలో బెల్ట్, వయస్సు, బరువు ఆధారంగా పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ స్వర్ణం, ద్వితీయ రజతం, తృతీయ బహుమతిగా కాంస్య పతకాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. బాలికలు, బాలురకు గ్రాండ్ ఛాంపియన్ షిప్ కింద రూ.5వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేస్తామని చెప్పారు. ఈ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు నగరంలోని వివిధ హోటళ్లలో బస ఏర్పాటు చేయనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో కరాటే షాటోకాన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బైరి మహేందర్, గణపాక రవి, బంగారి లక్ష్మణ్, రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్య, ఊరుగొండ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ఊరికో వైకుంఠధామం

ఉపాధి నిధులతో శ్మశానవాటికలు

ఒక్కో నిర్మాణానికి రూ. 10 లక్షలు

గ్రామాల్లో తీరనున్న 'అంతిమ' బాధలు



పూర్తయిన వైకుంఠధామాల నమూనా



శ్మశాన వాటికలను పరిశీలిస్తున్న శాసనమండలి విప్

బచ్చన్నపేట : పల్లెల్లో అంతిమ సంస్కారానికి పడుతున్న ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రభుత్వం ఉపాధిహామీ నిధుల కింద గ్రామానికి రూ. 10 లక్షల చొప్పున శ్మశాన వాటికల నిర్మాణానికి కేటాయిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 210 గ్రామాలతో పాటు శివారు గ్రామాలలో సైతం నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. ఈజీఎస్ లెక్కల ప్రకారం జిల్లాలో 222 రెవెన్యూ గ్రామాలున్నాయి. ప్రభుత్వ స్థలాలు కలిగి ఉండి ఎలాంటి అడ్డంకులు లేని ఈ గ్రామాలలో శ్మశాన వాటికల నిర్మాణాలకు 121 ఎస్టిమేట్‌లు ఈజీఎస్ అధికారులు జనరేట్ చేసినట్లు చెబుతున్నారు.

ఇందులో జనగామ 17, దేవరుప్పుల4, నర్మెట్ట, తరిగొప్పుల 9, లింగాల ఘన్‌పూర్ 13, బచ్చన్నపేట 13, స్టేషన్‌ఘన్‌పూర్, చిలుపూర్ 19, గుండాల 4, పాలకుర్తి 5, రఘునాధపల్లి 9, జఫర్‌ఘడ్ 13 మొత్తం 106 గ్రామాలలో వైకుంఠధామాల నిర్మాణాలకు అనుమతులు రాగా వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి. శ్మశాన వాటికల్లో స్నానపు గదులు, విశ్రాంతిభవనం, ఖననం చేసేందుకు గద్దెలు, రెండు దింపుడు కళ్లాలు, స్టోర్‌రూంలను నిర్మిస్తున్నారు. ప్రతీ గ్రామానికి తప్పని సరిగా శ్మశాన వాటిక నిర్మాణం జరిపేలా చూసుకోవాలని శాసన మండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిలు ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ప్రతీ సమావేశంలో చెబుతూ వస్తున్నారు. దీంతో ఇటీవలి కాలంలో పనులలో కొంత కదలిక వచ్చి ముందుకు సాగుతున్నాయి. త్వరగా పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అన్నారు.

ఇబ్బందులు తప్పనున్నాయి ..

- నల్లగోని బాలకిషన్ గౌడ్, బచ్చన్నపేట



శ్మశాన వాటికల వద్ద సౌకర్యాలు కరువై ఎవరైన చనిపోతే తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం సరిపడ నీటి సౌ కర్యం, బట్టలు మార్చుకునేందుకు గదులు, శవాలను కాల్చేందుకు ప్రత్యేక దిమ్మెలు, విశ్రాంతి భవనం నిర్మిస్తున్నారు. అందరికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం హర్షణీయం.

అన్ని గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టాలి

-కిశోర్‌కుమార్, ఏపీవో బచ్చన్నపేట



ప్రభుత్వం గ్రామాల్లో వైకుంఠధామాలు నిర్మించుకునేందుకు ఈజీఎస్ ద్వారా నిధులు కేటాయింపులు జరుపుతోంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటి వరకు మండలంలోని 17 గ్రామాలకు శ్మశాన వాటికల నిర్మాణాల కోసం ఎస్టిమేట్‌లు వేసి జనరేట్ చేశాం. ఐదు గ్రామాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్థలాలు కలిగిన అన్ని గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేస్తాం.

'ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి'

జనగామ కల్చరల్: ప్రభుత్వం జానపద కళాకారులను ఆదుకోవాలని ప్రముఖ జానపద కళాకారులు కడకంచి పాపయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహిళా కోలాట బృందాల జిల్లా అధ్యక్షురాలు నల్ల రేణుక అధ్యక్షత వహించగా పాపయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాటే ప్రాణంగా భావిస్తున్న జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

జానపద కళాకారుల కమిటీ ఎన్నిక ...

జానపద కళాకారుల సంక్షేమ సేవా సంఘం నూతన కమిటీని శుక్రవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జనగామ జిల్లా ఇన్‌చార్జి కన్వీనర్‌గా గట్టగళ్ల సంజీవ, ఉపాధ్యక్షులుగా చాట్ల కుమారస్వామి గౌడ్, మహిళా కోలాట బృందం అధ్యక్షురాలిగా నల్ల రేణుక, ఉపాధ్యక్షులుగా తిప్పరం సమ్మక్క, తూడి యాదమ్మ, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రాగల్ల నరేశ్, సభ్యత్వ కార్యక్రమాల జిల్లా ఇన్‌చార్జిగా శంకర్, గౌరవ సలహాదారులుగా కన్న పరశురాములు, డాక్టర్ రాజమౌళి, కడకంచి పాపయ్య, తూడి చంద్రయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడిగా చిట్ల ఉపేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా బండి రాములమ్మ ఎన్నికయ్యారు.

ప్రభుత్వ వైద్యులు అంకితభావంతో పని చేయాలి

జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నకుమారి



ఫైలేరియా మాత్రలు వేస్తున్న డీఎంహెచ్‌వో

జఫర్‌గడ్ : ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అన్న ప్రసన్నకుమారి అన్నారు. మండలంలోని కూనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఫైలేరియా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బోదకాలు వ్యాధితో బాధపడుతున్న వారు తప్పకుండా వైద్యాధికారుల సలహాలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఉన్న బోదకాలు బాధితులను గుర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల మంచి తనంతో ఉండాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బందిని చూడగానే వారిలో ఆత్మ విశ్వాసం పెరిగేలా నమ్మకాన్ని కలిగించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీహెచ్.సంధ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి భజన్‌లాల్, హెచ్‌ఈవో సుధీర్, హెచ్‌ఎస్ రమేష్, హెచ్‌వీ లీల, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ చేసిన ఏడీ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ : రాష్ట్ర వైద్య శాఖ ఏడీ డాక్టర్ ప్రభావతి శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫైలేరియా నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. బోదకాలు రోగి ఆస్పత్రికి రాగా నివారణకు మందులతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ జి.కరుణాకర్, సూపర్‌వైజర్లు జమాల్, రమణ, వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

'మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి'



టేకు మొక్కలను నాటుతున్న డీఏవో వీరూనాయక్

లింగాలఘణపురం: మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ గుర్తించాలని జిల్లా వ్యవసాయాధికారి వీరూనాయక్ అన్నారు. శుక్రవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామాన్ని సందర్శించిన డీఏవో హరితహారం కార్యక్రమంలో భాగంగా టేకు మొక్కలను నాటారు. అనంతరం యాదగిరి అనే రైతుకు చెందిన పత్తిపంట క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురువాలంటే వనాలను పెంపొందించాలని తద్వారా కరువు పరిస్థితులకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జీ ఏవో మురళి, ఏఈవో రచన తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

వధువుకు పుస్తె, మట్టెలు అందజేత

బచ్చన్నపేట: వివాహం జరుగుతున్న ఓనిరుపేద కుటుంబంలో వధువుకు పుస్తె, మట్టెల కోసం ప్రముఖ సామాజిక సేవకులు, టీఆర్ఎస్ నేత ముక్కెర తిరుపతిరెడ్డి అర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మండల కేంద్రమైన బచ్చన్నపేటకు చెందిన గడ్డం బాలమణి, నరేష్ దంపతుల కూతురు శ్రీలత వివాహం శనివారం జరగనుంది. నిరుపేద కుటుంబం కావటంతో స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్‌తో పాటు మరి కొందరు తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించి పుస్తె, మట్టెలకు అయ్యే ఖర్చులు భరిస్తానని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను శక్తిమేర ఆదుకునేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. కాగా నరేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తిరుపతిరెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో నేతలు నల్లగోని బాలకిషన్‌గౌడ్, కాళ్ల రవి, శ్రీనివాస్, పలువురు కులసంఘం నేతలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న తిరుపతిరెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై వీరభద్రరావు

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు

నర్మెట: నిత్యం ఏదో ఒక పనిలో ఉండే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు క్రీడలు మానసికోల్లాసం కలిగిస్తాయని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండలకేంద్రం శివారు ఆగాపేట గ్రామంలో యువకులు విలేజ్ ప్రీమియర్ లీగ్ పేరుతో కబడ్డీ క్రీడలను నిర్వహిస్తుండగా క్రీడలను శుక్రవారం ఎస్సై వీరభద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువకులంతా కలిసి గ్రామస్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అందరు స్నేహపూర్వకంగా ఉండి క్రీడాస్ఫూర్తితో ఆటలాడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ హెచ్‌ఎం రాధిక, పీఈటీ సుధారాణి, దివ్య, వార్డు సభ్యుడు ముకుందం, బుడ్డ భాస్కర్, యువకులు బొక్క సుజయ్‌కుమార్, ఏర్పుల యబ్నెజర్, రాజు, ఉదయ్, అనిల్, కాశిరాం, ఎస్ఎంసీ ఛైర్మన్ సమ్మయ్య పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలల బంద్

జనగామ ఎడ్యుకేషన్ : ఎస్సీ వర్గీకరణలో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు శుక్రవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు విద్యాంసంస్థలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎస్సీల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వాలకిది న్యాయం కాదన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో

పాలకుర్తి : ఎస్సీ వర్గీకరణపై కేంద్రప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని నిరసనగా ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కళాశాలలు బంద్ పాటించాయి. కార్యక్రమంలో నరేష్, ఉపేందర్, భాస్కర్, అశోక్, శ్రీకాంత్, గణేష్, సాయితేజా తదితరులున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ నిర్వహించారు. వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొండి వైఖరి వీడాలన్నారు. కార్యక్రమంలో బి.రాజబాబు, ప్రదీప్, రాకేష్, వెంకటేశ్, హరీష్, రాజు, వరుణ్, పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఎంఎస్ఎఫ్ రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలో విద్యాసంస్థలు బంద్ నిర్వహించాయి. వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదింపజేయాలని లేని పక్షంలో తమ ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కుంటి మహేందర్, బర్రె మల్లేశ్, రమేశ్, శ్రీహరి పాల్గొన్నారు.



జనగామలో బంద్‌ను పర్యవేక్షిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

కాకతీయ పట్టణాభివృద్ధి (కుడా) పరిధిలోని గ్రామాల్లోని రైతులు దరఖాస్తు చేసుకున్న సాదాబైనామాల క్రమబద్ధీకరణ మందకొడిగా సాగుతోంది. తహసీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటివరకు కొంత మేరే సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించగా.. మిగతావి అలాగే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి రాక సుమారు లక్ష దరఖాస్తులు పేరుకుపోయాయి. కుడా పరిధిలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ పరిస్థితులపై ప్రత్యేక కథనం..



కొందరికి మోదం
సాదాబైనామాలు
కొందరికి ఖేదం

రైతులు వీఆర్వోలకు అందజేసిన సాదాబైనామాల దరఖాస్తులు

- సాదాబైనామాల దరఖాస్తుల స్వీకరణలో విచిత్ర పరిస్థితి
- కుడా పరిధిలోని రైతులపై ప్రభుత్వం చిన్నచూపు
- మీ సేవ దరఖాస్తులకే మోక్షం.. వీఆర్వో దరఖాస్తుల తిరస్కరణ
- ఆందోళనలో రైతులు.. అవకాశమివ్వాలని వేడుకోలు
- లక్షకు పైగా పెండింగ్‌లో దరఖాస్తులు

ఐనవోలు (వరంగల్ అర్బన్ జిల్లా)

రాష్ట్ర ప్రభుత్వం పట్టేదార్ పాస్ పుస్తకాలు లేని భూముల క్రమబద్దీకరణకు 2016 జూన్‌లో నోటిఫికేషన్ జారీచేసింది. రిజిస్ట్రేషన్ ఫీజు ప్రభుత్వమే భరించి పట్టేదార్ పాస్ పుస్తకం అందిస్తామని ప్రకటించడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. రైతులు మీ సేవ లేదా వీఆర్వోలకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీంతో కుడా పరిధిలోని గ్రామాల్లోని రైతులు కొందరు మీసేవలో.. ఎక్కువ మంది వీఆర్వోలకు దరఖాస్తు చేసుకున్నారు. సరిగ్గా ఇక్కడే అసలు సమస్య మొదలైంది. హైదరాబాద్ హెచ్ఎండీఏ, వరంగల్ కుడా, మున్సిపాలిటీ, కార్పొరేషన్, నగర పంచాయతీ పరిధిలోని (రాష్ట్ర వ్యాప్తంగా) గ్రామాల్లో దరఖాస్తులను తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో వీఆర్వోలు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించలేదు. అలాగే వెబ్‌సెట్‌ను కుడా ప్రభుత్వం లాక్ చేసేసింది.

సడలింపు ఇచ్చి కొర్రీ పెట్టి..

కుడా, పట్టణ, పరిధిలోని గ్రామాల్లో రైతులు గ్రామీణ నేపథ్యం ఉన్న వారేనని, వారినీ సాదాబైనామాల క్రమబద్ధీకరణ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. దీంతో 2017 ఫిబ్రవరినెలలో రాష్ట్ర ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. గతంలో మీసేవ నుంచి దరఖాస్తు చేసుకున్నవారికే ఈ అవకాశం కల్పిస్తూ.. వీఆర్వోల దగ్గర ఉన్న దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. దీంతో వీఆర్వోల దగ్గర దరఖాస్తు చేసుకున్న రైతులు ఆందోళన చెందారు. అయితే వాస్తవంగా వీఆర్వోల దగ్గర ఉన్న దరఖాస్తులే వేల సంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఐనవోలు మండలంలోని 10 రెవెన్యూ గ్రామాలకు ఒకటి సింగారం గ్రేటర్ వరంగల్‌లో విలీనం కాగా, 7 గ్రామాలు కుడా పరిధిలో ఉన్నాయి. మీసేవ నుంచి 4,687 దరఖాస్తులు వచ్చాయి. వీఆర్వోల దగ్గర ఇంకా 5 వేలకుపైగా వెబ్‌సెట్‌లో నమోదు కానివి మిగిలి ఉన్నాయి.

లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్

కుడా పరిధిలోకి అర్బన్ జిల్లాలో 11 మండలాలు, జనగామ జిల్లాలో 3, వరంగల్ రూరల్ జిల్లాలో 5 మండలాలు కలుపుకుని మొత్తం 19 మండలాలు కాగా, 181 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల నుంచి వీఆర్వోలకు వచ్చిన దరఖాస్తులు లక్ష వరకు ఉన్నాయి. కాగా, తొలుత వీఆర్వోలకు దరఖాస్తులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పడం వలనే వారికి ఇచ్చామని, అలాకాక మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోమని చెబితే అలాగే చేసేవారమని రైతులు పేర్కొంటున్నారు. "మా పక్కన ఉన్న భూమి రైతు మీసేవలో దరఖాస్తు చేస్తే 13-బి వచ్చింది. రేపో మాపో పట్టేదార్ పాస్ వస్తుంది.. మేము వీఆర్వోకు ఇవ్వడమే పాపమైందా" అని ఆవేదన చెందుతున్నారు. తాము కూడా సాధారణ రైతులమేనని.. ఈ శిక్ష తమకెందుకు అని రైతులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

అడకత్తెరలో వీఆర్వోలు

రైతుల దరఖాస్తులు వీఆర్వోల మెడకు చుట్టుకున్నాయి. సాదాబైనామాల గురించి రైతులు గ్రామాల్లో వీఆర్వోలను నిలదిస్తున్నారు. దీంతో ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక వారు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు ఎప్పుడు వస్తాయా.. తమ దగ్గర ఉన్న దరఖాస్తులను ఎప్పుడు మీసేవలో అప్‌లోడ్ చేయాలా అని ఎదురు చూస్తున్నారు. గ్రామాలకు వచ్చే జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు రైతులు ఈ విషయమై ఫిర్యాదులు చేస్తుండడంతో వీఆర్వోల పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. అయితే ప్రభుత్వం మూడోసారి అనుమతిస్తూ సాదాబైనామాల వెబ్‌సెట్ ఓపెన్ చేస్తే కాని వీటి పరిస్థితి పరిష్కారం అయ్యే పరిస్థితి కనిపించడంలేదు.


రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరాం..

రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏ, కుడా పరిధిలోని గ్రామాల్లో సాదాబైనామా దరఖాస్తులను తీసుకోవద్దని సూచించింది. తరువాత సడలింపు ఇచ్చింది. కానీ అప్పుడు వెబ్‌సెట్ లాక్ అయి ఉండటంతో వీఆర్వోలు దరఖాస్తు చేయలేకపోయారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అనుమతి కోరుతూ లేఖలు రాశాం. ప్రభుత్వం ఎప్పుడు అనుమతి ఇస్తే అప్పుడు దరఖాస్తులను అప్‌లోడ్ చేసి సాదాబైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభిస్తాం.

- దయానంద్, జాయింట్ కలెక్టర్ వరంగల్ అర్బన్ జిల్లా

సిటీకి.. డయాబెటీస్

- వరంగల్ మహానగరంలో పెరుగుతున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు
- రాష్ట్రం సగటుకన్నా 1.4 శాతం అధికం
- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడి
- మానసిక ఒత్తిడి, వ్యాయామలేమి వ్యాధికి కారణం



హన్మకొండ, ఆంధ్రజ్యోతి

వరంగల్ మహానగర పురుషుల్లో మధుమేహవ్యాధి తీవ్రత అధికంగా ఉన్నది. రాష్ట్రంలో సగటు కన్నా నగరవాసుల్లో 1.4శాతం మధుమేహ రోగులు అధికంగా ఉన్నారు. ఇటీవల కేంద్ర, ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన జాతీయ కుటుంబ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం.. 15-49 ఏళ్ళ మధ్య వయసున్న పురుషుల్లో రక్తంలో చక్కెర ఆరు శాతం అధికంగా ఉన్నట్టు తేలింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాత్రం ఇదే వయసు వాళ్ళు 7.4శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ 7.4 శాతం పురుషుల్లో రక్తంలో చక్కెర శాతం అధికంగా ఉంది. అంటే మొత్తం అవిభాజ్య వరంగల్ జిల్లా జనాభా 35లక్షల మందిలో (50 ఏళ్ళ వయసున్న 11.66 లక్షల మంది పురుషులతో కలుపుకొని) 86వేల మంది వ్యాధి బారినపడ్డట్టు సర్వేలో స్పష్టం అయింది. ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని నగరంలోని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పురుషుల్లోనే ఎక్కువ


పాత వరంగల్ జిల్లాలో స్త్రీల కన్నా పురుషుల్లో మధుమేహవ్యాధి ఎక్కువగా ఉండడానికి కారణం.. వారు రోడ్డు పక్కన అపరిశుభ్ర పరిసరాల్లో అమ్మే చిరుతిళ్ళు తరుచూగా తింటుండడమేనని డాక్టర్లు చెబుతున్నారు. దీనికి తోడు మానసికఒత్తిడి, అస్తవ్యస్థ జీవన విధానం, శారీరక వ్యాయామం లేకపోవడం కూడా ప్రధాన కారణమంటున్నారు. అందువల్లనే పరుషులు సునాయాసంగా మధుమేహం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చక్కెర మోతాదులు

అంతర్జాతీయంగా ఆమోదించిన ప్రమాణాల ప్రకారం ఆరోగ్యకరమైన వ్యక్తిలో చక్కెర శాతం 100 మిల్లీ గ్రాములకన్నా తక్కువ ఉంటే అతడు సాధారణంగా ఉన్నట్టే. మధుమేహ దశ ప్రారంభానికి ముందు చక్కెర శాతం 100-125 మిల్లీగ్రాముల మధ్య ఉంటుంది. మధుమేహ దశ 126 మిల్లీగ్రాముల నుంచి ప్రారంభమవుతుంది. 140 మిల్లీగ్రాములు దాటితే మధుమేహం అధికంగా ఉన్నట్టే. అవిభాజ్య వరంగల్ జిల్లాలో ఎండోక్రైనాలజీ డాక్టర్లు జనాభా నిష్పత్తి (ప్రస్తుతం ముగ్గురు ఎండోక్రైనాలజిస్టులు మాత్రమే ఉన్నారు)ని బట్టి చూస్తే చాలా తక్కువగా ఉన్నారు. ఫలితంగా మధుమేహ రోగుల చికిత్సకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అరకొర చికిత్స

మధుమేహ రోగ నిర్ధారణ చికిత్సా కేంద్రాల్లో ఇటీవల ద్వితీయ శ్రేణి నగరాల్లో వేగంగా విస్తరిస్తున్న ఐడియా క్లినిక్స్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటీస్, ఎండోక్రైనాలజీ, ఆడిపాసిటీ) వల్ల సమస్య కొంత వరకైనా తీరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మధుమేహ చికిత్స విధానాల్లో నాణ్యత కూడా ద్వితీయ శ్రేణి నగరాల్లో అంతంత మాత్రంగానే ఉంటోంది. నైపుణ్యమున్న డాక్టర్లు తగినంత మంది లేకపోవడం, డాక్టర్-రోగి నిష్పత్తి తక్కువగా ఉండడం, అన్ని రకాల సంబంధిత రోగ నిర్ధారణ చికిత్సా సదుపాయాలుండే కేంద్రాలు లేకపోవడం కూడా రోగుల పెరుగుదలకు దోహదం చేస్తోంది. మధుమేహ నెఫ్రోపతి మధుమేహ నేత్ర సమస్యలు, మధుమేహ కాలి సమస్యలు నిర్ధారించే కేంద్రాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.





మధుమేహానికి దూరంగా ఉండాలంటే...

- ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలి
- సమయానికి ఆహారం తీసుకోవాలి
- నూనె పదార్థాలు ఎక్కువ తీసుకోకూడదు
- అదే పనిగా టీవీ చూడకూడదు
- ఆహారపు అలవాట్లు, పద్ధతులు మార్చుకోవాలి
- మూడు నెలలకోసారి షుగర్ పరీక్షలు చేయించుకోవాలి
- ప్రతీ రోజు ఒక గంట వ్యాయామం చేయాలి
- మానసిక ఒత్తిడులకు దూరంగా ఉండాలి



పెరుగుతున్న మధుమేహరోగులు

వరంగల్ నగరంలో మధుమేహ రోగుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. 1970-80 మధ్య కాలంలో ఉన్న మధుమేహ వ్యాధి పరిస్థితులకు ఇప్పటికీ ఎంతో ఉంది. ఆ రోజుల్లో మధుమేహం బారిన పడిన రోగులు 50-60 ఏళ్ళ వయసులో ఉండేవారు. ఇప్పుడు రోజులు పూర్తిగా మారిపోయాయి. తండ్రీ కొడుకులిద్దరూ మధుమేహ రోగ చికిత్సకు కలిసి వస్తుండడం ఎంతో బాధాకరం. సరైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు, వ్యాయామం వల్ల మదుమేహాన్ని నియంత్రించవచ్చు.

- డాక్టర్ సుధాకర్‌రావు, ప్రముఖ ఎండోక్రైనాలజిస్టు



వరంగల్‌లో ఐడియా క్లినిక్

వరంగల్ నగరంలో ఐడియా క్లినిక్ అందుబాటులోకి రాబోతోంది. 2015లో హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్, ఎండోక్రైనాలజీ అండ్ ఆడిపాసిటీ (ఐడియా) మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యాధునిక సదుపాయాలతో రోగ నిర్ధారణ చికిత్సలు అందిస్తోంది. ఒక చోట పన్నెండు మందికిపైగా డాక్టర్లు మధుమేహ సంబంధిత వ్యాధులైన న్యూరోపతి నెఫ్రోపతి, పౌష్టికాహర సూచనలు, హృద్రోగం, రోగ నిర్ధారణలు, ఫిజియోతెరపీ, మానసిక వ్యాధి నిర్ధారణ వంటివెన్నో వైద్య చికిత్సలు చేస్తుంటారు. ఈ కేంద్రం హన్మకొండ నక్కలగుటలోని అశ్విని ఆస్పత్రిలో ఈనెల 13వ తేదీన ప్రారంభమవుతుంది.

- డాక్టర్ కలహలపల్లి శ్యామ్, ఐడియా సెంటర్స్ సంచాలకుడు



హ్యాపీ 4 డేస్




కలెక్టరేట్ (వరంగల్ అర్బన్)

ప్రతీ రోజు కార్యాలయంలో ఫైళ్లతో కుస్తీ.. పనిభారం భరించలేక పోతున్నాం.. కాస్త విశ్రాంతి తీసుకునే సమయం దొరికితే బాగుండు.. అంటూ ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఇది సదావకాశం. నేడు శనివారం నుంచి వరుసగా నాలుగు రోజులు(ఈనెల 12 నుంచి 15వరకు) సెలవులు వచ్చాయి. రెండో శనివారం, ఆదివారం, శ్రీ క్రిష్ణాష్టమి, ఆగస్టు 15 వేడుకలు.. ఇలా నాలుగు రోజులు ప్రభుత్వ సెలవులు రావడంతో కుటుంబసభ్యులతో టూర్ ప్లాన్ చేసుకుంటున్నారు.

కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత సుమారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రతీ ఉద్యోగిపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంది. అంతకుముందు నగరంలో పని చేసిన ఉద్యోగులు ప్రస్తుతం జయశంకర్, మహబూబాబాద్, జనగామ, రూరల్ జిల్లాల్లో ఉద్యోగం చేస్తున్నారు. వీరు రోజూ పనిచేసే ప్రాంతం నుంచి వరంగల్ నగరానికి రాకపోకలు సాగిస్తుంటా రు. అటు పని ఒత్తిడితో పాటు ప్రయాణ బడలికతో అలసిపోతున్నారు. కొన్ని శాఖల్లో రాత్రి 10గంటల సమయం వరకు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇలా ప్రతీరోజు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఉద్యోగులకు నాలుగు రోజుల సెలవులు ఊరట నిచ్చాయి. నాలుగురోజుల పాటు కుటుంబ సభ్యులతో గడుపుదామని సిద్ధమవుతున్నారు.

- వరుసగా నాలుగు సెలవులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు
- కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం
- సందడిగా మారనున్న పర్యాటక ప్రాంతాలు, సినిమా హాళ్ళు, హోటళ్ళు



హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న తమ పిల్లలకు సైతం వీకెండ్‌తో కలిపి రెండు రోజులు సెలవు రావడంతో వారిని పిలిపించుకుంటున్నారు. దీనికితోడు కొత్త సినిమాలు సైతం విడుదల అయ్యాయి. దీంతో ఉద్యోగులు కాలక్షేపం కోసం సినిమాలు, షాపింగ్ మాల్స్, టూరిజం ప్రదేశాలను పెద్ద ఎత్తున సందర్శించనున్నారు. ఆగస్టు 15 వేడుకల కారణంగా ఉద్యోగస్తులకు కాస్త పని ఉన్నప్పటికీ ఫైళ్ళ ఒత్తిడి నుంచి మాత్రం తప్పించుకుంటున్నామనే ఆనందం ఉంది. ఈ నాలుగు రోజుల పాటు సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, పర్యాటక ప్రాంతాలు, హోటళ్ళు సందడిగా మారనున్నాయి. అయితే ఇంకేందుకు ఆలస్యం.. మీరు కూడా ఈ నాలుగు రోజులు కుటుంబసభ్యులతో హ్యాపీగా గడపండి..



ఘాటెక్కిన ఉల్లి

- కిలో హోల్‌సేల్‌గా రూ.30, రిటేల్‌గా రూ.50
- మరింత పెరిగే అవకాశం ఉందంటున్న వ్యాపారులు

వరంగల్‌టౌన్




ఉల్లి ధరలకు రెక్కలొచ్చాయి. నాలుగు రోజుల కిందటి వరకు కిలో రూ.10 ఉండగా, అమాంతం ఉల్లిగడ్డ ధర పెరిగిపోయింది. హోల్‌సేల్ దుకాణాలలోనే కిలో రూ.30 కాగా, రిటేల్ కిరాణాషాపుల వరకు వచ్చేసరికి కిలో ఉల్లి రూ.50కి ఎగబాకింది. ఇంకా పెరిగే అవకాముందని వ్యాపారులు చెబుతుండడంతో సామాన్య జీవులు కలవరపడుతున్నారు. నిన్న మొన్నటి వరకు టామాట ధరలు కొండెక్కి కూర్చుంటే... ఇప్పుడు ఉల్లి వంతు వచ్చింది. దీంతో సామాన్యుడి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది. ఉల్లి ధరలు మరింత పెరగక ముందే సంబంధిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకుని ధరలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే గతంలో లాగా సబ్సిడీతో ఉల్లిగడ్డల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర ఎందుకు పెరిగిందంటే..

ఇటీవల కురిసిన వర్షాలకు ఉల్లిగడ్డలు పాడైపోయాయి. అలాగే మన ప్రాంతాలలో ఉల్లి సాగు తగ్గడంతో ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, హర్యాణా రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. విషయం తెలిసిన వాళ్లు ఇప్పటికే ఐదు, పది కిలోల చొప్పున తీసుకు వెళుతున్నారని కూడా చెబుతున్నారు.

ప్రభుత్వం సబ్సిడీతో ఉల్లిగడ్డ పంపిణీ చేయాలి



ఉల్లి గడ్డలు కిలో రూ.30 దాటితే ప్రభుత్వమే సబ్సిడీ మీద ప్రతీ కుటుంబానికి నెలకు ఐదు కిలోల చొప్పున పంపిణీ చేయాలి. గతంలో కూడా ఉల్లిగడ్డలను ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసింది. అయితే ధరల పెరుగుదలపై అధికారులు వెంటనే స్పందించి ధరల నియంత్రణకు చర్యలను చేపట్టాలి.

- ఉమారాణి ఇందిరమ్మ కాలనీ

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకీ, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

